రా: ప్రయోగించడమేమిటి! కొన్నాళ్ళలో పితూరీల బాధపడ్డాక సింహద్వారాన్ని బంధించి దొడ్డి దార్నే రాకపోక జేసుకుంటూ, వాకిట్లో నౌకర్నొకణ్ణిపెట్టి ఎవరొచ్చినా యింట్లో లేరని పింమతోవాళ్ళన్నొంపిందంటే! ఆ వెధవ, ఆ తుంటరి, రామలింగడు. నా పేరు రామకృష్ణుడు. లేకపోతే నా యనా, ఆరుశాస్త్రాలు జదినా, కొద్దో గొప్పో వేదం నేర్చుకున్నా, ఏదో పేరు సంపాదించుకున్నా. అట్లాంటి ముండాకొడుక్కి చిలిపిగో లేమిటి?

మూ: ఇదా, రాయలవారి నూరుతప్పలి వాం! 'నాకు ప్రభువువారు నూరు తప్పల కినా మిచ్చారిచ్చా' రని వాడే వాగుడు!

రా. సరే, అంతట్లో అయిందీ మాయ వెధవ! వీడు చేసే తప్పు జెప్పుకోడానికింటికంతా రావడం నేను లేనందం కొన్నాళ్ళు జరిగేటప్పటికి ఈ మొత్తం విజయనగరాన్నంతా. కాలిక్కె తినూ చే భరించలేక కొంతమంది రాయల్తో మొరబెట్టుకున్నారు. పిలవండి రామకృష్ణన్నారు. చూడగానే "ఏమిటయ్యా యీ గోల: ఊరంతా నీవేవేవో అల్లర్లు చేస్తున్నావంటారు, ఏమిటయ్యా"? అని అడిగారు. నామనస్సెట్లా వుంటుందో విచారించండి? నేను మీతో చెప్పిందంతా చెప్పా. తెగనవ్వి లాక్కురాండి వాణ్ణన్నారు అప్పుడేదో అల్లరి కెళ్తున్నాడు కాబోలు, నా వెనంతో లాక్కొచ్చారు. వాణ్ణి చూడగానే రాయలు ఉప్పొంగిపడి "అచ్చంగా మీలాగే వున్నాడయ్యా" అని, "ఏమయ్యా బ్రాహ్మడా, ప్రభువులు నాకు నూరు తప్పలయినా మిచ్చారని చెప్పుకుంటున్నావట, యెప్పుడిచ్చామన్నారు. వాడు టక్కున్నా మొగంజూసి 'చిత్తమయ్యా తమరు? అన్నాడు నేల్దిగాలపడి చూస్తూంటే "అట్లా చూస్తారేం? మీరు ప్రభువులు కారటండీ. —నియోగ ప్రభువులు. ప్రభువులంటేమీరే నని నా భావం కాని సార్వభౌములు కాదన్నాడు. సభకంతా పొట్టలు చెక్కలయ్యాయ్. రాయలు నవ్వాగి తర్వాత 'భలే చమత్కారివయ్యా బ్రాహ్మడా మీ గురువు పెట్టిన నియమానికి తోడు ఎవరి ఆసికి గౌరవానికీ లోపంలాకుండా అల్లర్లు రోజూకు నూరల్లర్లు చేసకో. ఇప్పట్నుంచీ వాటిని మేమే కొంటాం. అయితే రామకృష్ణయ్యగారి వేపంతో గనపిస్తే మాటడక్కదని సెలవిచ్చారు. చిత్తమన్నాడే జుట్టు పగంకత్తి ంమకుంటూ ని కళ్ళాడు. నేను తలబట్టి చూచుకుంటూ యింటికొచ్చి నౌకర్ని మాన్పించి, సింహద్వారం తెరిపించి నిశ్చింతగా నుండడం మొదలెట్టా.

భ: ఉన్నాడా చివరిదాకా నుద్దా?

రా: లే కెక్కడి కెళ్తాడు. చివరకు నన్ను సాగనంపాడు వెధవ.

ఓ: (జ్ఞాపకంచేసుకుంటూ) ఉండండుండండి, బావా... కృష్ణయ్యగారూ, మీరెప్పుడైనా—

"చీపరబాపర తీగల
జేపలబు టలినట్లు చెప్పిన నీ యీ
కాపుకవిత్వపు కూతలు
బాపనకవిరుని చెవికి ప్రమదంబిచునా?"

—అన్న పద్యం చెప్పారా?

రా: (ఆశ్చర్యపడి) ఏమిటే, ఏంపద్యం, ఇట్లాటి విషవాక్యం నే జెప్తానా. నావాక్కట్లా వొస్తుందా. సంగతి?

భ: ఔరా, వాడే చెప్పండాలి. ఒకరాత్రి మావాండ్లు కొందరొక సభ చేసి నేం జెప్పిన పద్యాల్ను చదివమన్నారు. ఆ సభలో కొక బ్రాహ్మణుడొస్తే, మీరే ననుకుని అంగా స్వాగతం జేసి కూర్చుండబెట్టి సభ ఉద్దేశం తెలిపారు. ఒకఘుడియ చదివి సభాపా. మా వాండ్లిప్పుడు స్వామీ యెట్లావున్నాయని అడిగారు. కవి అడిగితేనేగాని చెప్పనన్నాడు. అదాచారమను కని అంతా ఊరుకుంటే నేనే అడిగా. అడిగితే నా కీబహుమాన మిచ్చాడు. అరి దుర్మార్గుడా! రామకృష్ణయ్యగారికీ మనకులమంటే యెంత నిరసన అనుకునేవాణ్ణి చాలాకాలం.

రా: కుంగలింగ తెంగుడూ! అకొ స్తే యే మనేవాణ్ణో యిప్పుడెందుకూ? నేనమటు కా పద్యం చెప్పలా?

భ: నీలబ్ధి పోనిచ్చావు కావుకదయ్యా! నాణ్ణంటించి దేవుడు తిగ్గ శాస్తి చేసాడు నీకు!

రా: చల్లార్చుకోవయ్యా! కడుపుమంట చల్లాగా! విధికథ జెప్పి ప్రాణం విసిగించవాడు. (అని ఉత్తరీయం పరుచుకు పడుకుంటాడు)

నే: చిత్తం (అని యేదో అడగబోతుంటే)

రా: (లేచి కూర్చుని) వరం బుచ్చుకున్న మూడోనాడు మధ్యాహ్నం సంవాహం వేళ స్వామీ, యీ గో జిప్పటికి నలభై యాడు తిప్ప జేసా. నలభై యాడోద తమ వ్రాస్తున్న గ్రంథానికి చేసానన్నాడు. చింపాడోయే మోనని యేమిటదంటే నే నతతాకలో అప్పటికి చివర వ్రాసిన పద్యం తర్వాతి—

ఉ. లింగనిషిద్ధ కల్పాల చెలింగని మేచ ......
..............................
..............................
......రామలింగ కవి లింగనికీర్తి హసించు దక్కులక్.

అని వ్రాశానని దాన్ని తీస్తే తన్ను చంపుకున్నట్లని ఆ తప్పు క్షమించాలని కోరాడు. ఏం జెయ్యను—సరేనన్నా. ఇప్పటికీ వుందా భ్రష్టకారి పద్యం నా గ్రంథంలో!


నే: నాంచి మేకంటేవాడే దొరికాడు శిష్యుడుగా: తర్వాత, కవిత్వానికి స్త్రీలో...

రా: (ఆడ్డమొచ్చి) ఊ అడగూ! కవిత్వానికీ స్త్రీ లోలత్వానికీ సంబంధ ముందంటారే ఆ విషయంలో మీ సంగతేమి టని కాదూ నీ వడిగేది? సమాధాన మిది. నా మగ్గురుకీ ఆగో లేను. ఇంతకూ మా ఘాటిగా రేమైనా మిగల్చి స్తేగా రెయొకరికైనా వుంచడానికి. మా విధవ లేకపోను. ఉంటే నా ణ్లాంటిస్తును నీ సందేహం తీర్చడానికి. (భార్యను లేచి) మరిచిపోయినా మీ సంభాషణల్లో: నాదుడు మన కొంగరు కో పిల్చాపెట. వెళ్దాం రండి. నాయనా, వెళ్ళొస్తాం.

నే: ఒక్క మనవి: ఉపాసించి, ఉపాసించి శ్రమగా ఉంది. తమరు మాదయ్యగారి...(అపుకని) చిత్తం సద్దుకొండి. నేనె ఆహ్వానించుకుంటా. దయుంచండి!

ముగ్గురు: మళ్ళీ రొప్పుడు పిలిస్తే వస్తూ డొస్తాం దానికేం నాయనా! నీమాత్రం మనస్సు విచ్చేవ్వకూ మాట్లాడరు.

[సమాప్తము]



సింహళ ప్రధాని సేనానాయకెగారికి మద్రాసు పౌరుల స్వాగతము.

# మార్షల్ రాజకీయ వ్యూహము

(7 వ పేజీ తరువాయి)

నాయకత్వాన అగ్నేయ ఆసియా పమాఖ్యగా ఏర్పడాలని తాను వాంఛిస్తున్నట్లు ఒక బ్రిటిష్ ఉద్యోగి మధ్య నాతో అన్నాడు. కానీ తన భావంతో ఏకీభవించేవారూ బహు కొద్దిమందే నని కూడా ఆయన మాట కలిపాడు. అయితే అమెరికన్ ముఖ్యోద్యోగులలో చాల మంది ఆయన భావాన్ని హర్షించనున్నారని ఆయనకు నేను తెలిపాను.

ప్రపంచం, మాండలిక సమాఖ్యలుగా కూడి రావలసిన సమయం వచ్చినట్లే కనబడుతూంది. తర్వాత కావలిస్తే ఈ మండలాల, అంతర్భాగ ధనాన్ని బిగించుకోవచ్చును. ఈ పురోభివృద్ధికే తాను చేయూత నొసగనున్నానని తన చేతల వల్ల మార్షల్ తెలుపుతున్నాడు.

1946 అక్టోబరులో, బెర్లిన్‌లో ఉన్న ఉన్నత అమెరికన్ అధికారులంతా జర్మనీ ఐక్యతను సాధించటంలో రష్యాతో కలిసి పనిచేయగలమనే గట్టిగా నమ్మారు. 1947 జనవరిలో, అమెరికన్ రాజ్యాంగ కార్యదర్శిగా అయినప్పుడు మార్షల్ కూడా సోవియట్ ప్రభుత్వంతో, తన ముందువారంతా సామరస్యం కుదుర్చుకోలేకపోయినా తాను కుదుర్చుకోగలననే ఆశించాడు. జూన్‌లో హార్వర్డులో ఇచ్చిన మహోపన్యాసంలో రష్యా ప్రాచ్య యూరప్‌తో తదుపరి గ్రహాలు అందరితో కలసే, యూరప్ పునరుద్ధరణకు తామెల్లా పూనకోవలసిందే విశదీకరించాడు.

కాని పారిస్ సమావేశంలో, మాలటోవ్ ఎగురు తిరగడంతో, జెకోస్లోవేకియా పోలండుల, పారిస్ ఆర్థిక సమావేశంనుంచి విరమించుకో నలపించని స్టాలిన్ హెచ్చరించటంతో, అంతకన్నా ముఖ్యంగా, మొన్నటి సమిష్టిరాజ్య సమితిలో, విషిన్స్కీ చేసిన దీర్ఘోపన్యాసాలతో - మార్షల్, (సంపూర్ణ రష్యావిషయంలో, హతాశుడు అగూడనలేము గాని) అమెరికా, ఇంగ్లండు, ఫ్రాంసు, సమిష్టరాజ్యాలలో, ఏకీభవించటానికి ఇష్టం ఉన్న దేశాలకే తన ప్రణాళిక వర్తింప జేయటానికి ప్రతి నూనుకొన్నాడు.

ఫ్రాంసు, ఇటలీలలో, రాజకీయ సమ్మెలు, (మాస్కోతో సామరస్యం కుదరటం కను మాపు మేరలో లేదన్న) అమెరికన్ అధికారవర్గాల అభిప్రాయాన్ని బలపరిచాయి. రష్యాతో తక్కిన నాకీ విభేదం తప్పదన్న విషయం, విషాద భరితమైనా, నగ్నసత్యంగా తయారయింది.

అంటే, క్రెమ్లిన్‌తో అమెరికా ప్రభుత్వం సంప్రదింపులు, రాయబారాలు జరుపుతూ ఉండదని నా భావం కాదు. కాని, మార్షల్ ఇతర ప్రపంచ సమస్యలమీద, ముఖ్యంగా చైనామీద, తన దృష్టి కేంద్రీకరించవచ్చును.

అమెరికన్ రాజనీతికి యూరప్‌తోటే ఊపిరి సల్పటంలేదు. ఆసియా విషయం తలపోసేందుకు వ్యవధి కనబడటం లేదు. అమెరికన్ రాజ్యాంగవేత్తలతో, నా నవజాతిలోనే సమస్యలు పైచిలుకు ఆసియాఖండంలోనే ఉంది కదా అని చూపెండి. "నిజమే! కాని మేము యూరప్‌ను రక్షించాలి" అంటారు. ఆసియా తనకు తనే ఏదో ఆరంభించాలని వాళ్ళ ఆశయము.

ఇల్లా ఆరంభింప గలిగేందుకు, చైనా కవకాశం లేదు. చైనా చాల ఘోర పరిస్థితిలో అంతర్విభాగాలతో, జీర్ణావస్థలో పేదపడి ఉంది. సమిష్టి రాజ్య సమితికి చైనా విషయంలో ఏం చెయ్యాలో తెలియటం లేదు. 1946 లో మార్షల్ చైనాలో ఉండి స్వయంగా పరిస్థితులు గమనించాడు. కమ్యూనిస్టులను అభ్యుదయ నిరోధకులను తోసేసి, సర్వపక్ష సమ్మేళన మొనర్చటమే ఇందుకు విధాన మని అనుకున్నాడు కాని ఆయన కోరినటువంటి కలిమిడి వరాలు చైనా రాజకీయరంగంలోనే లేకపోయాయి.

చైనా విషయంలో ఏదో చెయ్యవలసిందని రిపబ్లికన్ పక్షాలు మార్షల్ నెగదోస్తున్నాయి. ఆ... గవర్నర్ డ్యూయీ (రిపబ్లికన్ నాయకుడు) కృషికి ప్రతిఫలంగా, చైనా విషయలో 60 మిలియను డాలర్ల ఖర్చును కూడా, ఆస్ట్రియా, ఫ్రాంసు, ఇటలీ ఋణాలతో పాటు కలపటం కన్నా ఎక్కువ జరిగిం దేమీ లేదు.

సోవియట్ యూనియన్‌లో కొంత ఆర్థిక స్థిరం, రూప మాత్రంగానైనా చిక్కేదాకా చైనా ఆగవలసి వుంటుంది. ఇకనుంచీ అమెరికన్ ప్రభుత్వము, సంధిపత్రాలకూ, నామమాత్ర విశ్వసంబంధ బాంధవ్యాలకూ విలువ ఎక్కువ ఇయ్యకుండా, మిత్రదేశాలలో ఆర్థిక రాజకీయ రంగాలలో, ప్రత్యక్షఫలితాలను తెప్పించేందుకే ఎక్కువ కృషి చేస్తుంది.

# అంబరాంబుజాలు

(11-వ పేజి తరువాయి)

అత్యుత్కృష్టమైన నీతిని అవి ప్రబోధిస్తున్నాయి—ఏమో, కాలక్షేపానికి తప్ప పత్రికల్లో కథలంటే శ్రద్ధా, గౌరవమూ చూపే బుద్ధిమంతులు లేకకాని, బాగుపడాలంటే వాటిల్లో అంతటి గొప్ప నీతి, సందేశము గర్భితమై ఉన్నాయి.

వాటిలోని వివరాలు ఏమయితేనేమి, అతని ఆశలూ ఆశయాలూ అంబరాబ్జాలే నని. అతడు అతిదీనుడుగా, నికృష్టుడుగా, అందరి సంస్థలకు అఖ్ఖు చాచి నిట్టూర్పుస్తున్నట్లుగా చిత్రించబడ్డానంటే చాలును.

ఈ రకపు రచనల నన్నిటినీ పూర్వపక్షం చేస్తూ రామనారాయణ తన అస్త్రాన్ని, కొంచెం ఆలస్యంగా నయితేనేమి, ప్రయోగించక పోలేదు.

ఇది పదేళ్ళ క్రిందటి మాట—

* * * *

నేటి తెలుగు రచయితల్లో రామనారాయణకు ఒక స్థానం లేకపోలేదు.

కాని ప్రపంచధోరణి మాత్రం కేవలం అతడు ఊహించిన రీతి మారినట్లు లేదు. మొదట్లో తన బంధువులూ, స్నేహితులూ తన ప్రత్యేకతనూ, గొప్పతనాన్నీ ఒప్పుకోనప్పుడే, తాడు తెలుగుదేశం అతిమంకుచితంగా తనకు ప్రథమ తాంబూలాన్ని ఇవ్వడానికి ఎన్నో వంకలు చెప్తూ తన లుబ్ధత్వాన్ని ప్రదర్శిస్తున్నా, ఇదే మరో దేశం అయితే తా నింతకంటే ఎన్నో రెట్లు గొప్పవాడయి ఉండునని అనుకోకుండా ఉండలేడు. అంతేకాదు: పై భాషలనుంచి, దేశాలనుంచి గాని తనకు కీర్తి వస్తే అప్పుడు ప్రపంచం అంటే తెలుగుదేశం తనకు బ్రహ్మరథం పట్టుతుందని అతని విశ్వాసము. మునుపూ ఇలాగే అనుకొనేవాడు. తన బంధువుల గురించీ స్నేహితుల గురించీ—ఇప్పుడు తెలుగు వాళ్ళందరి గురించి ఊహిస్తున్నాడు. సంఖ్యలో విస్తృతిలో భేదముతప్ప ధోరణి ఎప్పటిదే.

అతనికి కావలసే వాళ్ళకూ సావకాశం లేకపోలేదు. అతనికి పేరువచ్చినపాటి డబ్బు రాలేదు. ఆ పేరైనా అతని ఆశల, ఆశలకూ అవి మానంలో కాలిచినప్పుడు, ఏకీభవం కాదు. అతని ఆశలు అంబరాంబుజాలే! ఏమీ లేకుండా కబుర్లు చెప్పగానే సరా!

... ... ... ...

కబుర్లు చెప్పడమే గాక దోషమేనా! రచయితలయి కొందరివాళ్ళు ఇతరం మహారచయితల గురించీ, మహాత్ముల గురించి హెచ్చుగానో తక్కువగానో కబుర్లు చెప్పటంలేదూ? అల్లాగే అతడూను. మాగుర్తులు మనిషిగా కాక, ఎల్లప్పుడూ అతణ్ణి రచయిత అనే ఒక యంత్రంగా ఎందుకు చూడాలి, అయితే స్వర్ణ తానొక రచయిత ననే ఋజువు కాసుకుని అదే తానన్నట్లుగా లోకంలో అతడు ప్రవర్తించటమే ఆ రకం చూపుకు కారణమయి ఉంటుంది.

అలా కాకుండా రామనారాయణ సామాన్య మానవుడుగా ప్రపంచంతో హృదయపూర్వకంగా కలిసి మెలిసి ఉన్నట్లయితే, అతని రచనలు ఇప్పటికంటె ఎన్నో రెట్లు సహజంగా, సజీవంగా, సునిశితంగా, సుందరంగా ఉండి ఉండునేమో!

తెలుగు సాహిత్యమనె బంగారానికి ఇంకొక వన్నె వచ్చియుండును!

ఎన్ని వచ్చినా, ఏమయినా అంబరాంబుజాలు అంబరాంబుజాలే! అవి మనం ఎంత ఎత్తుకు వెళ్ళినా ఊహకుకైతం అందీ అందనట్లుగానే ఉంటాయి.